క్లుప్తంగా

సేవాలాల్ జయంతి రోజు సెలవు ప్రకటించాలి



పిట్లం: రాష్ట్ర ప్రభుత్వం బంజారాలను గుర్తించి సేవాలాల్ మహారాజ్ జయంతిని అధికారికంగా నిర్వహించడం అభినందనీయం అని లంబాడీల ఐక్యవేక ఉమ్మడి జిల్లాల అధ్యక్షుడు కాట్రొత్ రవీందర్ నాయక్ పేర్కొన్నారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈ నెల 15న జరిగే సేవలాల్ మహారాజ్ జయంతిని పురస్కరించుకొని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సెలవు దినంగా ప్రకటించాలని ఆయన కోరారు.

బీఆర్ఎస్ యూత్ ప్రచార కార్యదర్శి నియామకం



దోమకొండ: బీఆర్ఎస్ మండల యూత్ ప్రచార కార్యదర్శిగా పిస్నెం నాగేంద్ర వర్మను నియమించినట్లు ఆ పార్టీ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మధుసూదన్ రావు, బొమ్మెర శ్రీనివాసులు తెలిపారు.

పంచాయతీ భవన నిర్మాణానికి భూమి పూజ

బాన్సువాడ రూరల్: మండలంలోని జక్కల్దాని తండా గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి సర్పంచ్ సంగ్యానాయక్ ఆదివారం భూమిపూజ చేశారు. భవన నిర్మాణానికి స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి రూ.20 లక్షలు మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు జమ్లానాయక్, బన్సీనాయక్, రూప్‌సింగ్, దూప్‌సింగ్, రాకేష్, ఓంకార్,దరావత్ మోహన్, పూల్‌సింగ్ పాల్గొన్నారు.

చెక్కుల పంపిణీ



పిట్లం: సీఎంఆర్ఎఫ్ పేదలకు వరంలాంటిదని మాజీ ఎంపీపీ రజనీకాంత్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం ఆయన మండలంలోని బండపల్లి గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో పలువురు లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు.

కార్యవర్గం ఎన్నిక

బాన్సువాడ టౌన్: చిరు వ్యాపారుల సంఘం అధ్యక్షుడిగా మామిళ్ల రాజును ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా సిరాజుద్దీన్, మోహన్, ప్రధాన కార్యదర్శిగా కమ్మడి గంగారం, సంయుక్త కార్యదర్శులుగా హన్మండ్లు, శ్రీనివాస్, కోశాధికారిగా మల్లేశం, ప్రచార కార్యదర్శిగా దయాల్, సలహాదారులుగా మోచీ సావిత్రి, గోపాల్, హన్మండ్లు, మంగలి విఠల్, మోచీ బల్‌రాం, కుర్షిద్ ఎన్నికయ్యారు.

బీఆర్ఎస్ ఆధ్వర్యంలో అన్నదానం



భిక్కనూరు/కామారెడ్డి టౌన్: మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో ప్రభుత్వ విప్ గంప గోవర్దన్ జన్మదినం సందర్భంగా ఆదివారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. యువకులకు స్పోర్ట్స్ కిట్లు అందజేశారు. కామారెడ్డిలోని వృద్ధాశ్రమం, ఎస్సీ బాలుర హాస్టల్ విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు నర్సింహారెడ్డి, రంజిత్‌వర్మ, సర్పంచ్‌లు తున్కి వేణు, విండో చైర్మన్ వెంకట్‌రెడ్డి, జూకంటి ప్రభాకర్‌రెడ్డి, లక్ష్మీపతి యాదవ్, భూమేష్ యాదవ్ పాల్గొన్నారు.

నేడు ప్రజావేదిక

ఎల్లారెడ్డి: ఉపాధి హామీపథకం కింద చేపట్టిన పనులకు సంబంధించి ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం ఎంపీపీ మాధవి అధ్యక్షతన ప్రజావేదిక కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో నారాయణ తెలిపారు. సోషల్ ఆడిట్ సిబ్బంది పనులను తనిఖీ చేస్తారని పేర్కొన్నారు. కార్యక్రమానికి సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు హాజరుకావాలని ఆయన కోరారు.

సీపీఐలో కార్మికుల చేరిక

కోటగిరి: మండల కేంద్రంలోని పలువురు కార్మికులు ఆదివారం సీపీఐ బాన్సువాడ నియోజకవర్గ ఇన్‌చార్జి దుబాస్ రాములు ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. ఈసందర్భంగా దుబాస్ రాములు మాట్లాడుతూ పార్టీ సిద్ధాంతాలు, ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం చేస్తున్న ఉద్యమాలకు ఆకర్షితులై కార్మికులు తమవైపు మొగ్గు చూపుతున్నారని పేర్కొన్నారు.



చదవాలంటే అడవిలో నడవాల్సిందే!

- బెజుగంచెరువు తండాలో అంగన్‌వాడి కేంద్రం, ప్రభుత్వ పాఠశాల లేక ఇబ్బందులు
- సమీప గ్రామానికి వెళ్తున్న విద్యార్థులు
- పాఠశాల ఏర్పాటు చేయాలని స్థానికుల డిమాండ్



బెజుగంచెరువు తండా నుంచి కాలినడకన బొల్లాంలో ఉన్న పాఠశాలకు వెళ్తున్న విద్యార్థులు

నాగిరెడ్డిపేట: చదువుకోవాలంటే మండలంలోని బెజుగంచెరువు తండాకు చెందిన చిన్నారులు ప్రతి రోజూ అడవిలో నాలుగు కిలోమీటర్లు నడుచుకుంటూ వెళ్లాల్సిన పరిస్థితి. స్థానికంగా అంగన్‌వాడీ కేంద్రం, ప్రభుత్వ పాఠశాల లేకపోవడంతో సమీపంలో ఉన్న బొల్లారం గ్రామానికి బెజుగంచెరువు తండాకు చెందిన విద్యార్థులు కాలినడకన వెళ్తున్నారు. తండా నుంచి దాదాపు 50 మంది విద్యార్థులు బొల్లారం వెళ్తుండటంతో స్థానికంగా ఉన్న విద్యార్థుల తల్లిదండ్రులు ఎవరో ఒకరు వారి వెంట వెళ్తున్నారు. తండాకు చెందిన మూడేళ్ల నుంచి పదేళ్లలోపు వయసు కలిగిన విద్యార్థులు నిత్యం నాలుగు కిలోమీటర్ల దూరం వెళ్తున్నారు. తండాలో కనీసం అంగన్‌వాడి కేంద్రం కూడా లేకపోవడంతో చాలా మంది చిన్నారులు బొల్లారం వరకు వెళ్లడానికి అవకాశం లేక ప్రీస్కూల్‌కు దూరం అవుతున్నారు. అంతేకాకుండా అంగన్‌వాడీ కేంద్రం నుంచి చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు పంపిణీ చేయాల్సిన పౌష్టికాహారం బెజుగంచెరువు తండాకు చెందిన వారికి సరిగా అందడం లేదు. తండాలో అంగన్‌వాడి కేంద్రం, పాఠశాల లేకపోవడం వల్ల తమ పిల్లలు విద్యకు దూరమవుతున్నారని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బెజుగంచెరువు తండా నుంచి బొల్లారం పాఠశాలకు వెళ్లే విద్యార్థులకు దారి పొడవునా ఎన్నో ప్రమాదాలు పొంచి ఉన్నాయని తండాకు చెందిన వారు వెల్లడించారు. విద్యార్థులపై ఒక్కో సారి కోతుల మూక దాడులకు పాల్పడుతుండటంతో చిన్నారులు భయపడి పాఠశాలకు వెళ్లాలంటేనే భయపడుతున్నారు.

పాఠశాల ఏర్పాటు చేయాలి



నాకు నలుగురు ఆడపిల్లలు. వారు మా తండా నుంచి నాలుగు కిలోమీటర్లు నడిచి బొల్లారం స్కూల్‌కు వెళ్లలేక పోతున్నారు. తండాలోనే పాఠశాల ఏర్పాటు చేయాలి. – మలావత్ రాజేశ్, బెజుగంచెరువు తండా

భయం భయంగా స్కూల్‌కు..



మా పిల్లలు మా తండాకు సమీపంలో ఉన్న బొల్లారం స్కూల్‌కు భయం భయంగా వెళ్తున్నారు. కోతులు దారిలో ఒక్కోసారి దాడులకు పాల్పడుతున్నాయి. దీంతో మధ్యలోనే స్కూల్‌ను మానేస్తున్నారు. –శాంత, బెజుగంచెరువు తండా

చదువుకు దూరం



తండాలో పాఠశాల లేకపోవడంతో చదువుకునేందుకు సమీపంలో ఉన్న గ్రామానికి వెళ్లలేక మా పిల్లలు చదువుకు దూరం అవుతున్నారు. 14 ఏళ్లలోపు పిల్లలందరూ చదువుకోవాలని ప్రభుత్వం చెబుతోంది. స్థానికంగా పాఠశాల లేకపోతే ఎలా చదువుకుంటారు. –మంజుల, బెజుగంచెరువు తండా

కాంగ్రెస్ విజయాన్ని ఎవరూ ఆపలేరు



రైతులతో మాట్లాడుతున్న సుభాష్‌రెడ్డి



ప్రచారం చేస్తున్న కాసుల బాల్‌రాజ్

సదాశివనగర్: ఎన్నికల్లో కాంగ్రెస్ విజయాన్ని ఎవరూ ఆపలేరని పీసీసీ ప్రధాన కార్యదర్శి, ఎల్లారెడ్డి నియోజకవర్గం ఇన్‌చార్జి వడ్డేపల్లి సుభాష్‌రెడ్డి అన్నారు. హాథ్ సే హాథ్ జోడో కార్యక్రమంలో భాగంగా ఆయన మండల కేంద్రంతో పాటు పద్మాజివాడి, కల్వరాల్, మోడేగాం గ్రామాల్లో ఆదివారం గడప గడపకు కాంగ్రెస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కేంద్రంలో కాంగ్రెస్ వస్తే సామాన్యులకు న్యాయం జరుగుతుందన్నారు. నియోజకవర్గ ప్రస్తుతం ఎమ్మెల్యే సురేందర్‌ను ప్రజలు చెందాలు వేసు కొని గెలిపిస్తే బీఆర్ఎస్‌కు అమ్ముడుపోయాడని విమర్శించారు. కార్యక్రమంలో తిర్మన్‌పల్లి సర్పంచ్ బాల్‌రెడ్డి, నాయకులు మద్దెల బాగయ్య, జైపాల్ రెడ్డి, బాలరాజు, నవీన్, సూదర్శన్, సంతోస్ పాల్గొన్నారు.

అధికారం ఇస్తే ఒకే విడతలో రుణ మాఫీ

బాన్సువాడ టౌన్: కాంగ్రెస్ పార్టీకి ప్రజలు అధికారం ఇస్తే రూ.లక్ష లోపు ఉన్న పంట రుణాలన్నీ ఒకే విడతలో మాఫీ చేస్తామని కాంగ్రెస్ నియోజకవర్గం ఇన్‌చార్జి కాసుల బాల్‌రాజ్ అన్నారు. హాథ్ సే హాథ్ జోడో అభియాన్ కార్యక్రమంలో భాగంగా మండలంలోని దామరంచ, చించోల్లీ, అన్నారం, బీర్కూర్ గ్రామాల్లో ఆయన ఆదివారం పర్యటించి ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. నాయకులు ఖలేక్, హన్మండ్లు, కమలాకర్‌రెడ్డి, బోయిని శంకర్, గణేష్, సానేపు గంగారం, నందు, దొంతురాం కాశీరం, వహీద్, గుడాల నగేష్, సాయిలు పాల్గొన్నారు.

షబ్బీర్‌అలీకి సన్మానం

కామారెడ్డి టౌన్: పట్టణంలో గంగమ్మ జాతర ఉత్సవాలకు హాజరైన మాజీ మంత్రి షబ్బీర్‌అలీని గంగపుత్ర సంఘం నేతలు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు కైలాస్ శ్రీనివాస్ రావు, జిల్లా కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు పాక జ్ఞానేశ్వరి, నాయకులు రవి ప్రసాద్, గంగపుత్ర సంఘం నాయకులు పాల్గొన్నారు.



మాజీ మంత్రి షబ్బీర్ అలీని సన్మానిస్తున్న నేతలు

మార్కెట్ కమిటీ డైరెక్టర్‌కు సన్మానం



హన్మంత్‌రెడ్డిని సన్మానిస్తున్న రెడ్డి సంఘం నేతలు

నాగిరెడ్డిపేట: మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా ఎన్నికైన కొంసాని హన్మంత్‌రెడ్డిని ఆదివారం రెడ్డి సంఘం ఆధ్వర్యంలో సత్కరించారు.కార్యక్రమంలో రెడ్డి సంఘం అధ్యక్షుడు జగన్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి మహేష్‌రెడ్డి, సభ్యులు ప్రశాంత్‌రెడ్డి, కాంతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జుక్కల్ ఎస్సైకి అవార్డు



అవార్డు అందుకుంటున్న ఎస్సై మురళి

నిజాంసాగర్(జుక్కల్): రోడ్డు ప్రమాదాల నివారణకు సంబంధించిన శిక్షణా తరగతులు దిగ్విజయంగా నిర్వహించినందుకు జుక్కల్ ఎస్సై మురళీకి అవార్డు దక్కింది. అవార్డును ఎస్పీ శ్రీనివాస్‌రెడ్డి చేతుల మీదుగా ఎస్సై ఆదివారం అందుకున్నారు. ఈ సందర్భంగా ఎస్సైని ఎస్పీ శ్రీనివాస్‌రెడ్డి, అడిషనల్ ఎస్పీ అన్యోన్య అభినందించారు.

బీజేపీతోనే రాష్ట్రంలో అభివృద్ధి సాధ్యం



మాట్లాడుతున్న బీజేపీ అధ్యక్షురాలు అరుణతార

మద్నూర్: రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వస్తేనే అభివృద్ధి సాధ్యం అని బీజేపీతోనే రాష్ట్రంలో అభివృద్ధి సాధ్యమని ఆ పార్టీ జిల్లా అధ్యక్షురాలు అరుణ తార పేర్కొన్నారు. మండలంలోని పెద్ద ఎక్లారలో ఆదివారం ఆమె పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి గడపగడపకు బీజేపీ కార్యక్రమం నిర్వహించారు. బడుగు బలహీన, పేద ప్రజల కోసం కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తోందన్నారు. కార్యక్రమంలో నాయకులు చాట్లావార్ హన్మండ్లు, వీరేశం, కృష్ణపటేల్, విఠల్, మల్లికార్జున్, రాము, సంతోష్, చంద్రకాంత్, ఆశోక్, గంగాధర్, నాగరాజు, రాజు, విష్ణు, చిన్న గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

లింగంపేట: బీజేపీ బలోపేతానికి కృషి చేయాలని ఆ పార్టీకి చెందిన మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి నాయకులకు సూచిచారు. ఆదివారం ఆయన లింగంపేటలో ఏర్పాటు చేసిన ఆ పార్టీ బూత్ స్థాయి నాయకులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని ఆయన నాయకులకు సూచించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు దత్తురాం, రాంచందర్, సాయన్న, ఎల్లమయ్య, అఫ్రోజ్ తదతరులు పాల్గొన్నారు.

తాడ్వాయి: కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్‌రెడ్డి పేర్కొన్నారు. తాడ్వాయిలో ఆదివారం నిర్వహించిన బీజేపీ మండల స్థాయి కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బూతు స్థాయి నుంచి ప్రతి ఒక్కరు కలసి మెలసి పార్టీ పటిష్టతకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు వెంకట్‌రావు, నాయకులు మర్రి బాపురెడ్డి, మర్రి రాంరెడ్డి, పైలా కృష్ణారెడ్డి, వెంకట్‌రాంరెడ్డి, గంగారెడ్డి, రవిందర్ రావు, శ్యాంరావు, శ్రీనివాస్ పాల్గొన్నారు.



లింగంపేటలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్‌రెడ్డి

ముదిరాజ్‌లు రాజకీయంగా ఎదగాలి



మాట్లాడుతున్న ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షుడు విఠల్

ఎల్లారెడ్డి: ముదిరాజ్‌లు రాజకీయంగా ఎదగాలని ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షుడు బట్టు విఠల్ కోరారు. ఆదివారం ఎల్లారెడ్డిలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముదిరాజ్‌లను రాజకీయ నాయకులు ఓటు బ్యాంకుగా చూస్తున్నారని పేర్కొన్నారు. ముదిరాజ్‌లను వంచించే పార్టీలకు తగిన బుద్ధి చెప్పాలన్నారు. కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు గోనే శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయస్థాయి పోటీల్లో విజయానికి కృషి



యోగేష్‌రావును సన్మానిస్తున్న ఆర్యక్షత్రీయ సంఘం సభ్యులు

తాడ్వాయి: జాతీయస్థాయి వాలీబాల్ పోటీల్లో పాల్గొని జట్టు విజయానికి కృషి చేసిన తాడ్వాయికి చెందిన క్రీడాకారుడు యోగేశ్వర్‌రావును ఆర్యక్షత్రీయ సంఘం సభ్యులు ఆదివారం సన్మానించారు. మున్ముందు నిర్వహించే పోటీల్లో మరింత రాణించాలని వారు ఆకాంక్షించారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు తానయ్యోల లక్ష్మణ్‌రావు, రాజు, క్రిష్ణమూర్తి, బాలకిషన్‌రావు, శంకర్‌రావు పాల్గొన్నారు.

బోరు బావుల తవ్వకం

నిజాంసాగర్(జుక్కల్): జుక్కల్ మండలంలోని లొంగన్, నిజాంసాగర్ మండలం మాగి గ్రామాల్లో తాగునీటి కష్టాలను తీర్చేందుకు ఆదివారం బోరు బావుల తవ్వకాలను ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ కమ్మరికత్త అంజయ్య, నాయకులు నీలుపటేల్, రవిపటేల్ తదితరులు పాల్గొన్నారు.



అడవులను కాపాడుకోవాలి

మాచారెడ్డి: అడవులను కాపాడుకుంటేనే మానవ మనుగడ సాధ్యమవుతుందని ఎంపీపీ లోయపల్లి నర్సింగరావ్ అన్నారు. ఆదివారం ఆయన మాచారెడ్డిలో అటవీ శాఖ రేంజ్ కార్యాలయ భవనాన్ని ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటిని బాధ్యతగా సంరక్షించాలని సూచించారు. అటవీ ప్రాంతంలో వన్యప్రాణుల ఆహారానికి సంబంధించిన పండ్ల మొక్కలను పెంచేందుకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో అటవీ శాఖ ఇన్‌చార్జి రేంజ్ ఆఫీసర్ సుజాత, సెక్షన్ ఆఫీసర్ పవన్‌కుమార్, జయశ్రీ, జోహెల్, వైస్ ఎంపీపీ నర్సింహారెడ్డి, గజ్యానాయక్‌తండా సర్పంచ్ హంజీనాయక్ తదితరులు పాల్గొన్నారు.



కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ

రాజ్యాధికారంలో భాగస్వామ్యం కల్పించాలి

లింగంపేట: చాకలి కులస్తులకు రాజ్యాధికారంలో భాగస్వామ్యం కల్పించాలని చాకలి సంఘం జిల్లా అధ్యక్షుడు రాజయ్య డిమాండు చేశారు. ఆదివారం ఆయన లింగంపేట మత్తడి పోచమ్మ ఆలయం వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ చాకలి కులానికి చెందిన వారు ఒక్క ఎమ్మెల్యే కూడా లేకపోవడం దురదృష్టకరం అన్నారు. 250 యూనిట్ల వరకు విద్యుత్ ఉచితంగా ఇస్తున్నా ట్రాన్స్‌కోకు ప్రభుత్వం బిల్లులు చెల్లించక పోవడంతో లబ్ధిదారులు బిల్లులు చెల్లించాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి సంగయ్య, ఉపాధ్యక్షుడు ఎల్లయ్య, శంకర్, సాయిలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న చాకలి సంఘం జిల్లా అధ్యక్షుడు

ఆధ్యాత్మికం

■ నేటి నుంచి రేణుక ఎల్లమ్మ ఉత్సవాలు



దోమకొండ: మండలంలోని ముత్యంపేట రేణుక ఎల్లమ్మ ఆలయ వార్షికోత్సవ ఉత్సవాలను సోమవారం నుంచి బుధవారం వరకు నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేశారు. సోమవారం విఘ్నేశ్వర పూజ అనంతరం అమ్మవారి ఊరేగింపుగా తీసుకెళ్తారు. మంగళవారం బోనాలు, బుధవారం రేణుక జమదగ్ని కల్యాణం నిర్వహిస్తామని ఆలయ కమిటీ అధ్యక్షుడు ఎర్రోళ్ల రామా గౌడ్ తెలిపారు.

భిక్కనూరు: మండల కేంద్రంలోని రేణుకాదేవి ఎల్లమ్మ ఆలయం 47 వార్షికోత్సవ ఉత్సవాల్లో భాగంగా ఆదివారం రైతులు ఎడ్లబండ్ల ప్రదర్శన నిర్వహించారు. కుమ్మరిగల్లి ప్రాంతంలో ప్రారంభమైన ఎడ్లబండ్ల ప్రదర్శన భిక్కనూరు వరకు సాగింది.



■ యోగాకు ఆదరణ

కామారెడ్డి అర్బన్: జీవితం సన్మార్గం వైపు పయనించేందుకు మంచి ఆహారం అలవాట్లతో పాటు ధ్యానం, యోగా ఎంతో ఉపకరిస్తాయని ధ్యాన ఫౌండేషన్ వ్యవస్థాపకుడు రఘు గురూజీ పేర్కొన్నారు. స్థానిక శ్రీకృష్ణ గీతాభవనంలో ఆదివారం సంకల్పయోగాపై సత్సంగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను ఆన్‌లైన్ ద్వారా నేర్పిస్తున్న క్రియా యోగకు మంచి ఆదరణ లభిస్తుందని పేర్కొన్నారు. శ్రీకృష్ణ గీతాభవనం ప్రతినిధులు అర్వపల్లి రమేష్, టి.రాజయ్య, ఎం కే.సిద్ధిరాములు, పాత అశోక్ పాల్గొన్నారు.

■ శివరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలి

నాగిరెడ్డిపేట: మహాశివరాత్రి సందర్భంగా మండలంలోని తాండూర్ త్రిలింగేశ్వరాలయం వద్ద ఉత్సవాలను ఘనంగా నిర్వహించే విషయమై చర్చించేందుకు ఆలయ కమిటీ సభ్యులు, స్థానికులు సమావేశం అయ్యారు. ఆలయ కమిటీ చైర్మన్ దత్తు మాట్లాడుతూ ఉత్సవాల నిర్వాహణకు ఎలాంటి అవాంతరాలు కలగకుండా చర్యలు చేపట్టాలన్నారు. నాగిరెడ్డిపేట ఎంపీపీ రాజ్‌దాస్ తదితరులు పాల్గొన్నారు.

■ వెల్లివిరిసిన మత సామరస్యం



శివ స్వాములకు అన్నదానం చేస్తున్న ముస్లిం యువకుడు షేక్ అఫ్రోజ్

పిట్లం: రాజన్న ఆలయంలో శివ మాలధారణ స్వాములకు పిట్లంకు చెందిన షేక్ అఫ్రోజ్ అనే ముస్లిం యువకుడు ఆదివారం అన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేసి మతసామరస్యానికి ప్రతీకగా నిలిచారు. అన్నదానం చేసిన అనంతరం శివ స్వాములు షేక్ అఫ్రోజ్‌ను సన్మానించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో గురుస్వామి రమేష్, బసంత్, సుధాకర్, రాకేష్, పండరి, గంగారం, శ్రావణ్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ సభకు తరలి వెళ్లిన నేతలు



మద్నూర్ నుంచి వెళ్లేందుకు సిద్ధంగా కార్యకర్తలు

మద్నూర్/నిజాంసాగర్: మహారాష్ట్రలోని నాందేడ్ జిల్లా కేంద్రంలో ఆదివారం ఏర్పాటుచేసిన బీఆర్ఎస్ బహిరంగసభకు మద్నూర్, డోంగ్లీ, జుక్కల్, బిచ్కుంద, మద్నూర్ తదితర మండలాల నుంచి ఆ పార్టీ నేతలు, కార్యకర్తలు తరలివెళ్లారు. బహిరంగ సభకు సీఎం కేసీఆర్ హాజరవడంతో నాయకులు పెద్ద సంఖ్యలో వెళ్లారు. బహిరంసభ సక్సెస్ అయినట్లు మద్నూర్ బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సంగమేశ్వర్ వెల్లడించారు.



జుక్కల్ నుంచి నాయకులు..

గల్ఫ్ కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

కామారెడ్డి టౌన్: గల్ఫ్ కార్మికుల కోసం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి వారిని ఆదుకోవాలని బీఎల్‌టీయూ రాష్ట్ర కన్వీనర్ లింగమయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.సిద్ధిరాములు డిమాండ్ చేశారు. ఆదివారం కామారెడ్డిలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా రూ. 1,500 కోట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. 12న కమారెడ్డిలో గల్ఫ్ కార్మిక సంక్షేమ కోసం జిల్లా సదస్సును నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో బీఎల్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి కమ్మరి సదానందం, నాయకులు గంగమణి, సమీనా, గురుమూర్తి తదితరులున్నారు.

